రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రికి వినతిపత్రం

మండల బిజెపి నాయకులు అందజేత

వాయిస్ టుడే ప్రతినిదిజూలై 14: కేంద్ర మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కి బోయిన పల్లి నుండి వేములవాడ వరకు డబల్ నిర్మాణం, బోయిన్పల్లి నుండి బావుపేట వరకు రోడ్డు నిర్మాణం ,బోయిన్పల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, ఐ మాస్ లైట్స్ లకు నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించరు.ఈ కార్యక్రమం లో బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,బిజెపి చొప్పదండి నియోజకవర్గం ఉదారి నరసింహ చారి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎడపల్లిపరశురాములు, దళిత మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అమ్మిరిశెట్టి గంగయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి పాళోజి రాజేంద్రప్రసాద్, మెరుపుల గంగాధర్ గౌడ్, బిజెపి నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి,అన్నమల్ల మోహన్ బాబు, ఇల్లందుల బాలయ్య, మండల కార్యదర్శి నడిగొట్టు, శ్రీనివాస్ శ్రావణ పెల్లి మధు, విజయేందర్ రెడ్డి, కిరణ్, రమేష్, బ్రహ్మ ప్రసాద్ తదితరులు పాల్గొనారు .

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జమ్మికుంట పోలీస్ శాఖ వారి ఆధ్వర్యం లో సైబర్ అవేర్నెస్ ప్రోగ్రాం

జమ్మికుంట జూలై 14 (వాయిస్ టుడే): జమ్మికుంట లో పట్టణ సిఐ వరగంటి రవి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు సైబర్ నేరాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రవి మాట్లాడుతూ ప్రజలు సైబర్ మోసగాల్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంక్ వారు ఖాతాకు సంబంధించి ఎలాంటి లావాదేవీల గురించి అయిన మీ యొక్క బ్యాంక్ ఏ టీ ఏం నంబర్ , పిన్ నంబర్ నీ గానీ తెలపమని అడగరు కాబట్టి ఎలాంటి బ్యాంక్ లావాదేవీలను చేయాలనుకున్న బ్యాంక్ వెళ్ళాలి లేదా బ్యాంకింగ్ రంగానికి సంబంధించిన సంస్థల ద్వారానే చేయాలని సూచించారు. మోసగాళ్ళు చేసే ఫోన్ కాల్ లకు ఎలాంటి స్వంత సమాచారం ఇవ్వకూడదు, ఇచ్చి మోసాల భారిన పడకుండా ఉండాలి అని తెలియజేశారు.

ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు

ఇల్లందకుంట జూలై 14 (వాయిస్ టుడే): ఆదివారం రోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ఐత ప్రకాష్ రెడ్డి ని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఎం డి డాంలో దూకి ఆత్మహత్యకు పాల్పడబోయిన తల్లి మరియు కుమారుడు

ఇద్దరు వ్యక్తులను కాపాడిన లేక్ పోలీసులు

లేక్ అవుట్ పోస్టు ఎస్సై అర్షం సురేష్

కరీంనగర్ జులై 14(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎల్ ఎం డి డాం లో దూకి ఆత్మహత్యకు పాల్పడబోయిన విద్యానగర్ కు చెందిన చౌదారపు భారతమ్మ (58), చౌదారపు గిరీష్ కుమార్ (34) తల్లి మరియు కుమారున్ని ఆదివారం డాం కట్టపై గస్తీలో ఉన్న లేక్ అవుట్ పోస్టు పోలీసులు కాపాడారని, లేక్ ఎస్సై అర్షం సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కాపాడిన అనంతరం ఆత్మహత్యకు పాల్పడేందుకు గల కారణమేంటని తెలుసుకోగా కుటుంబ కలహాలున్నాయని తెలుపగా వారిని కౌన్సిలింగ్ కొరకు కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్ కు తరలించామని తెలిపారు.

బిజెపి నేత కుటుంబాన్ని పరమార్శించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 14: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గోదల సంపత్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఆదివారం సాయంత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కొత్తకొండలోని సంపత్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమార్శించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంపత్ కుటుంబ సభ్యులకు అండగా ఉండానని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి వెంట బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గసభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, గద్ద సమ్మయ్య, జిల్లా ఒబిసి మోర్చా ఉపాధ్యక్షులు ఊసకోయిల కిషన్, నాయకులు గుండెల్లి సదానందం, శ్రీరామోజు శ్రీనివాస్, అంబీరు కవిత, వేణు, కరుణాకర్, పిల్లి రవి, అయిత సాయి, దొంగల రాణా, బొజ్జపురి పృథ్వీ, రాంబాబు, కంకల సదానందం, పొడపర్తి రమేష్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

భీమదేవరపల్లి వాయిస్ టుడే జులై 14: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐఎయువైఎస్ఎ) ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలం నుండి మొత్తం పది జట్లు పోటీలలో పాల్గొనగా మొదటి నగదు బహుమతి ములుకనూరు హనుమాన్ వ్యయామశాల, రెండవ బహుమతి వంగర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ములుకనూరు ఎస్ఐ సాయిబాబు, సంస్థ అధ్యక్షులు తిరుమల రిషి, ఎస్ఆర్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల మొగిలి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు హుస్సేన్ బాషా, స్టాలిన్, శ్రీను, ప్రశాంత్, కోర్ టీం సభ్యులు వంశీ, ములుకనూరు సభ్యులు చందర్, అంజి, చంటి, మనోజ్, గిరిచరణ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్‌లో పెద్దపెల్లి జిల్లా విద్యార్థుల ప్రతిభ

పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జులై14(వాయిస్ టుడే) హైదరాబాద్ అల్ ఇండియా కుంగ్ ఫు వు ఫు అసోషియేషన్ ఆదివారం కే కే ఆర్ ఫంక్షన్ హాల్ ఉప్పల్ నిర్వహించిన, తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ రెండు వేల ఇరవై నాలుగు లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ నుంచి మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు అకాడమీ ఇద్దరు విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ గెలుపొందారు, అందులో జి. హర్ష వర్ధన్ రెండు గోల్డ్ మెడల్స్ కటా విభాగం లో ఒకటి స్పరింగ్ విభాగంలో ఒకటి ఇ. అభినయ్ కటా విభాగం లో రెండు సిల్వర్ మెడల్స్ కట స్పారింగ్ ఒకటి, గెలుపొందారు, గెలుపొందిన ఇరువురు విద్యార్థులను అకాడమీ మాస్టర్ జి సతీష్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

ఇవాళ తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు..

హైదరాబాద్: ఇవాళ తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు జోరుగా కురుస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని జిల్లాలను వాతావరణ శాఖ అప్రమత్తం చేసింది. కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. కాబట్టి ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఇక మరికొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నాయని తెలిపింది. వీటితో పాటు ఆదిలాబాద్, హైదరాబాద్, భద్రాద్రి, జగిత్యాల జిల్లాలో భారీ వర్షాలు కురవనున్నాయని వాతావరణ శాఖ సూచించింది. ఏపీలో కూడా కొన్ని ప్రాంతాలను వాతావరణ శాఖ అలెర్ట్ చేసింది. నేడు ఏపీలో రాయలసీమ, కోస్తా జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. మొత్తమ్మీద ఏపీ, తెలంగాణ రెండూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

డీసీఎంను ఢీకొని ఆర్టీసీ బస్సు దగ్ధం..

మహబూబ్‌నగర్: మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం భూరెడ్డిపల్లి వద్ద జాతీయ రహదారి 44పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డీసీఎంను ఢీకొని ధర్మవరం డిపోకు చెందిన బస్సు దగ్ధమైంది. డీసీఎం డీజిల్ ట్యాంక్ పేలడంతో నిప్పు అంటుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. వెంటనే బస్సు నుంచి ప్రయాణికులు దిగిపోయారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. 15 మంది ప్రయాణికులకు మాత్రం స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. బస్ హైదరాబాద్ నుంచి ధర్మవరానికి వెళ్తుండగా ఘటన చోటు చేసుకుంది.

గిరిప్రదర్శన వన మహోత్సవం ప్రారంభం..

భువనగిరి: తెలంగాణకే తలమానికంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి చెంత ప్రతి నెల గిరిప్రదక్షిణ చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత నెల చేపట్టిన గిరిప్రదక్షిణలో ఊహించని రీతిలో 10వేల మంది భక్తులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం జరిగిన నేపథ్యంలో సోమవారం ప్రదక్షిణలో భారీగా భక్తులు పాల్గొన్నారు. కొండచుట్టూ రెండున్నర కిలోమీటర్లు కొనసాగే ఈ గిరి ప్రదక్షిణ 6.05 గంటలకు వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యతోపాటు కలెక్టర్ పాల్గొన్నారు. గిరిప్రదక్షిణ సమయంలో వ్రత మండపం, సంస్కృత పాఠశాల, అన్నదాన సత్రం, గిరిప్రదక్షిణ రోడ్డుకు ఇరువైపులా, మల్లాపురం వద్ద గోశాల తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండు వేల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు.

ప్రియురాలు చెప్పిందని.. భార్య, ఇద్దరు పిల్లలను చంపిన వైద్యుడు

విషపు ఇంజెక్షన్‌తో భార్య ప్రాణాలు తీసి..

కుమార్తెలను ముక్కు, నోరు మూసి హత్య

కారును చెట్టుకు ఢీకొట్టి ప్రమాదంగా ప్రచారం

48 రోజుల తర్వాత వీడిన మిస్టరీ.. భర్త అరెస్టు

రఘునాథపాలెం, జూలై 14: కట్టుకున్న భర్తే వైద్యుడు! తనకొచ్చిన జ్వరం నయమయ్యేందుకు ఇంజెక్షన్ చేస్తానంటే అతడిని ఆమె ఎలా అనుమానిస్తుంది? భార్యను చంపేందుకు ఎప్పుడో పథకం వేసి, అవకాశం కోసం ఎదురుచూస్తున్న ఆ భర్త విషపు ఇంజెక్షన్‌ను ఇచ్చి ఆమె ప్రాణలు బలిగొన్నాడు. తర్వాత తన కన్నబిడ్డలిద్దరినీ ముక్కూ నోరు మూసి చంపేశాడు. ఆపై రోడ్డు ప్రమాదం జరిగినట్టు, ఆ ప్రమాదంలోనే భార్యాపిల్లలు చనిపోయినట్లు సీన్ క్రియేట్ చేశాడు. అయితే ఘటన జరిగిన 48 రోజుల తర్వాత అతడి దుర్మార్గం బట్టబయలైంది. మరో అమ్మాయితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఆ వైద్యుడు, తన ఆ ఆనందానికి భార్యాబిడ్డలు అడ్డుగా ఉన్నారని భావించి ఈ ఘోరానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. దీంతో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మం డలంలో రోడ్డు ప్రమాదం–ముగ్గురి మరణం ఘటన వెనుక మిస్టరీ వీడింది. ఖమ్మం ఏసీపీ రమణమూర్తి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా ఏన్కూ రు మండలం రామ్‌నగర్‌కు చెందిన కుమారి(28)కి రఘునాథపాలెం మండలం బావోజీ తండాకు చెందిన డాక్టర్ బోడా ప్రవీణ్‌తో 2019లో వివాహం జరిగింది. ప్రవీణ్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనస్థిషియా వైద్యుడిగా పనిచేస్తున్నాడు. ప్రవీణ్–కుమారి దంపతులకు కూతుళ్లు కృషిక(5), కృతిక (3) ఉన్నారు.

ఆయువు తీసిన అప్పులు!

తీర్చలేక రైతు ఆత్మహత్య.. రెండేళ్ల క్రితం తండ్రి బలవన్మరణం

వలిగొండ, జూలై 14: పంటల సాగు కోసం చేసిన అప్పులు ఆ కుటుంబంలో విషాదాన్ని నింపాయి. రెండేళ్ల క్రితం తండ్రి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా, కుమారుడు అదే సమస్యతో ఆయువు తీసుకున్నాడు. ఈ విషాదకర ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాకలో జరిగింది. గ్రామానికి చెందిన జోర్క శంకరయ్య, శ్యామల దంపతులకు ముగ్గురు కుమారులు. ఈ దంపతులు గ్రామంలో భూమిని కౌలుకు తీసుకుని సాగుచేస్తుండగా రెండేళ్ల క్రితం అప్పుల బాధతో శంకరయ్య ఆత్మహత్య చేసుకున్నాడు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి..

కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్

కామారెడ్డి టౌన్, జూలై 14: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాసగౌడ్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో డిక్లరేషన్ చేసిందని ఆయన గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచుతామని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించడం అభినందనీయమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాత నిర్వహించాలన్నారు. బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతోనే బీసీలు కాంగ్రెసను గెలిపించారన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. ఆదివారం కామారెడ్డిలో 'సమగ్ర కులగణన సాధన యాత్ర' ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన సభలో జాజుల మాట్లాడారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కులగణన చేపట్టాలన్న డిమాండ్‌తో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి నుంచి కరీంనగర్ వరకు ఈ నెల 14 నుంచి 31 వరకు ఈ యాత్ర నిర్వహిస్తున్నట్టు చెప్పారు. దేశవ్యాప్తంగా సమగ్ర కుల గణన చేస్తామని హామీ ఇచ్చి బీసీలను మోసం చేసినందుకే బీజేపీ 240 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చిందన్నారు. బిహార్ సీఎం నితీశ్, ఏపీ సీఎం చంద్రబాబు సామాజిక రిజర్వేషన్ల 50% పరిధిని ఎత్తివేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, లేకపోతే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కోదండరాం గణేష్ చారి, బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రవికృష్ణ, కార్యనిర్వహణ అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.